


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 87 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా శనివారం 7 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 87 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST SAT 7 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## రుణ గ్రహీతలకు ఊరట.. కీలక వడ్డీ రేట్లు యథాతథం

- రెపో రేటును యథాతథంగా ఉంచిన ఆర్బీఐ
- 5.25 శాతంగా కొనసాగనున్న వడ్డీ రేటు
- ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్న ద్రవ్య పరపతి కమిటీ
- ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని వెల్లడి
- 'న్యూట్రల్' విధానానికే కట్టుబడిన రిజర్వ్ బ్యాంక్

మిగతా 2లో

## ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

- బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం

మిగతా 2లో



# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు

- బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నారా లోకేశ్
- బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపు
- విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:'టీం 11' బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అనే విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు మన దేవాలయం లాంటి టీడీపీ ఆఫీసుకే వస్తారు. పార్టీని బలోపేతం చేసేందుకు మనం అహర్నిశలు కష్టపడాలి" అని చంద్రబాబు చెప్పిన మాటలను గుర్తుచేశారు.

### బూత్ స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం

"గ్రామస్థాయి నుంచి కాదు, బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. బూత్ స్థాయిలో బలంగా ఉంటేనే టీడీపీ బలంగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల తర్వాత కొన్ని బూత్‌లలో వేవ్ ఉన్నా ఎందుకు గెలవలేకపోయామనే కారణాలను అన్వేషించాలన్నారు. తన అనుభవాన్ని వివరిస్తూ, "1985 తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా ఎగరలేదు. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఓడిన చోటే గెలవాలని కార్యకర్తలతో కలిసి బూత్‌ల వారీగా సమీక్షించి, నాలుగేళ్లు తూచా తప్పకుండా పనిచేసి విజయం సాధించాం" అని తెలిపారు. సంస్థాగత నిర్మాణంపై నమ్మకంతోనే గెలిచానని, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

మిగతా 2లో




## జగన్ పరామర్శ యాత్రలో విషాదం..

### జోగి రమేశ్ ఇంటి సమీపంలో వైసీపీ నేత మృతి

- జగన్ పర్యటన నేపథ్యంలో జోగి రమేశ్ ఇంటికి వస్తున్న వైసీపీ నేత
- పల్స్ పడిపోయి కుప్పకూలిన వైసీపీ నేత రాంబాబు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జోగి రమేశ్ ను పరామర్శించేందుకు ఆయన తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నంకు బయల్దేరారు. ఈ క్రమంలో జోగి రమేశ్ ఇంటి సమీపంలో వైసీపీ నేత మృతి చెందారు. జగన్ వస్తున్న నేపథ్యంలో జోగి రమేశ్ ఇంటికి వెళుతున్న చిల్లకల్లు గ్రామ వైసీపీ అధ్యక్షుడు డి.రాంబాబు పల్స్ పడిపోయి కుప్పకూలారు. వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. మరోవైపు కాసేపటి క్రితం జోగి రమేశ్ ఇంటికి జగన్ చేరుకున్నారు. ఆయన ఇంటిని పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్ పర్యటన సందర్భంగా ఓ కుర్రాడు కూడా మరణించినట్టు తెలుస్తోంది. బైక్ పై విన్యాసాలు చేస్తూ బార్ గేట్ ను ఢీకొనడంతో అతడు మృత్యువాతపడినట్టు సమాచారం. మృతిచెందిన కుర్రాడిని ఇబ్రహీంపట్నంకు చెందిన భార్గవ్ గా గుర్తించారు.



## ఓడిపోయాక కోర్టుకొస్తారా?

### ప్రశాంత్ కిశోర్ పార్టీ పిటిషన్‌పై సుప్రీం అసహనం

- ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ
- 2025 బీహార్ ఎన్నికలను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణకు నిరాకరణ
- ఎన్నికల వేళ మహిళలకు రూ.10,000 పంచడంపై పిటిషన్‌లో ఆరోపణలు
- ప్రజలు తిరస్కరించాక కోర్టుకు వస్తారా అంటూ ధర్మాసనం అసంతృప్తి
- పాట్నా హైకోర్టుకు వెళ్లాలని సూచన

మిగతా 2లో

# ఇస్లామాబాద్ లో భారీ పేలుడు... 69 మంది మృతి



- మృతుల సంఖ్య 69కి చేరగా, 169 మందికి గాయాలు
- నగరంలో ఎమర్జెన్సీని ప్రకటించినట్లు పోలీసు అధికారి వెల్లడి
- గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు
- ఇస్లామాబాద్‌లోని షియా మసీదులో భారీ పేలుడు
- శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో జరిగిన దాడి
- ఇది ఆత్మాహుతి దాడి అని అనుమానిస్తున్న అధికారులు

పెన్ పవర్ డెస్క్:ఆత్మాహుతి దాడి నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ విధించింది. ఇస్లామాబాద్‌లోని షియా మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో మృతుల సంఖ్య 69కి చేరగా, 169 మంది గాయపడ్డారు. నగరంలోని షెహ్జాద్ టౌన్ ప్రాంతంలో గల షియా

మిగతా 2లో



## హిందూపురంలో కాల్పుల కలకలం..

### రౌడీషీటర్‌పై పోలీసుల ఫైరింగ్

- హిందూపురంలో రౌడీషీటర్‌పై పోలీసుల కాల్పులు
- సీఐ, కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేసి పారిపోయేందుకు యత్నం
- రౌడీషీటర్ నాగేంద్ర కాలిలోకి దూసుకెళ్లిన బుల్లెట్
- నిందితుడిపై ఏపీ, కర్ణాటకలో 90 కేసులు నమోదు
- గతంలో గ్యాంగ్‌రేప్ కేసులోనూ నాగేంద్ర నిందితుడు

పెన్ పవర్ డెస్క్: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. చిలమత్తూరు మండలం ఎర్రకొండ అటవీ ప్రాంతంలో

మిగతా 2లో

## కేంద్రమంత్రితో కలిసి 'క్వాంటం వ్యాలీ'కి నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన



- అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు రంగం సిద్ధం
- నేడు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ శంకుస్థాపన
- భారత్‌లో తొలి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు లక్ష్యం
- పరిశోధన, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయని అంచనా
- సామాన్యుడి జీవితంలో మార్పులు తీసుకురానున్న క్వాంటం టెక్నాలజీ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సరికొత్త సాంకేతిక అధ్యాయానికి నాంది పలుకుతూ, అమరావతి నేడు ఒక చారిత్రక ఘట్టానికి వేదిక కానుంది. ప్రపంచ క్వాంటం టెక్నాలజీ రంగంలో రాష్ట్రాన్ని, దేశాన్ని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడనుంది.

మిగతా 2లో

# తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉన్న పవన్
- ఎన్నికల ప్రచారం రద్దయినట్టు ప్రకటించిన జనసేన
- అనివార్య కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం రద్దయింది. ఇంతకు ముందు వెలువడిన ప్రకారం రేపు, ఎల్లుండి ఆయన ప్రచారం చేయాల్సి ఉంది. తాజాగా ఆయన ఎన్నికల ప్రచారం రద్దయినట్టు

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ఒంటరిగా బతకగలమా?

ఈ మధ్య కాలంలో తరచుగా యువత నోట వినిపిస్తున్న మాట కెరీర్ ముఖ్యం, పెళ్లి మా ఎదుగుదలకు ఆటంకం. మేము లక్షల జీతాలు తెచ్చుకుంటున్నాం. అవసరం అయితే ఇంట్లో పనులకు మనుషులను పెట్టుకుంటామనే ధోరణిలో వెళ్లిపోతున్నారు. అయితే, వీరు గ్రహించవలసిన విషయం ఏమిటంటే కొన్నాళ్ల వరకు ఈ జీవితం బాగానే ఉంటుంది. నలభై ఏళ్లు వచ్చాక అప్పుడు వీరిలో ఆలోచన మొదలవుతుంది. అప్పటి వరకు ఉన్న స్నేహితులు వారి వారి జీవితాల్లో స్థిరపడి పోవడం. బంధువులు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు పెద్దవారై పోవడం.. ఈ నేపథ్యంలో వారి మనసుల్లో ఒక అలజడి. నిజానికి ఒంటరి జీవితం సుఖాన్ని, సంతోషాన్ని ఇస్తుందా? ముఖ్యంగా పెళ్లి చేసుకుని, పిల్లలు కలిగిన తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయిన జంటలు, ఒంటరిగా ఎన్నో రకాల కష్టాలు అనుభవిస్తున్నారు. ఆడవారు శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టాలు పడుతున్నారు.. ఒంటరి జీవితం అనుకున్నంత సౌఖ్యంగా ఉండదు. ఒంటరిగా జీవిస్తూ పిల్లల్ని పెంచడం మరీ కష్టం. విద్యా వికాసం, ఆర్థిక స్వాతంత్రం, స్వతంత్ర భావాలను పెంపొందిస్తున్నాయి. అది ఒంటరి జీవితాన్ని ప్రోత్సహిస్తోంది. కావాలనో, విడాకుల కారణంగానో జీవిత భాగస్వామిని కోల్పోవడం వల్లనో ఇటీవల కాలంలో ఒంటరిగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. ఒంటరిగా బతకడం వల్ల జీవితాన్ని మన చిత్తం వచ్చినట్లు గడిపే అవకాశం ఉన్నప్పటికీ భవిష్యత్తు పట్ల భయం, పిల్లల ఆర్థిక సామాజిక భద్రతను గురించిన చింత వెంటాడుతూ ఉంటుంది. కొంతమందికి జీవిత భాగస్వామి అకాల మరణం మానసికంగా కుంగదీస్తుంది. ఇంటా బయటా బాధ్యతలు, ఆర్థిక సమస్యలు వెంటాడుతుంటాయి.. దానికి తోడు పిల్లల్ని పెంచడం తలకు మించిన భారం అవుతుంది. గతించిన వారి పేరిట జీవిత బీమా, అదనపు ఆదాయ వనరులు ఉంటే కొంత ఊరట కలుగుతుంది. విడాకులు తీసుకుని వేరుపడిన వారిలో కొందరికి పిల్లల్ని పెంచాల్సిన అదనపు బాధ్యత ఉంటుంది. మనోవర్తి వంటి వాటివల్ల ఆర్థికంగా కొంత నిలదొక్కుకో గలిగినా మనిషి సాయం లేకపోతే కష్టం. మీరు బయటకు వెళ్లినప్పుడు పిల్లలను కనిపెట్టుకుని ఉండేందుకు ఎక్కువ జీతం ఇవ్వాల్సి వచ్చినా మంచి పని మనిషిని పెట్టుకోవాలి. మీ లక్ష్యాలను పెద్ద మొత్తంలో నిధులు అవసరమయ్యే సమయాలను నిర్ధారించుకోండి. పిల్లల, విద్య, వివాహం వంటి అవసరాలను దృష్టిలో ఉంచుకోండి. కావాలని ఇష్టపడి ఒంటరిగా ఉంటూ కుటుంబాన్ని ఏర్పాటు చేసుకుంటే తప్ప ఒంటరి జీవితం నల్లేరుపై నడక కాదు.. జీవితం అంత సాఫీగా సాగదు. అయితే సానుకూల దృక్పథంతో, ముందుచూపుతో ప్రణాళిక రూపొందించుకుంటే ఒంటరి జీవితం గడపడం కొంత కష్టమైనా ఒడిదుడుకులు లేకుండా ముందుకు వెళ్లవచ్చు.. ఏది ఏమైనా ఒక మనిషికి ఇంకొక మనిషి తోడు అవసరం తప్పక కావాలి. అటువంటప్పుడు వివాహం చేసుకుని ఒక కుటుంబాన్ని కలిగి ఉంటే, ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సమాజంలో గౌరవం, భద్రత కలిగి ఉంటారు. కుటుంబం వలన ఎంతో కొంత మానసిక ధైర్యం లభిస్తుంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించి, పెద్దలతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటే మంచిది. ఒంటరి జీవితం కొన్నాళ్ల వరకు బాగానే ఉన్నా, తర్వాత్తర్వాత అభద్రతా భావం కలిగిస్తుంది. కాబట్టి జాగ్రత్త.

# కేంద్రమంత్రితో కలిసి ‘క్వాంటం వ్యాలీ’కి నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

- మొదటి పేజి తరువాయి

ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ హాజరుకానున్నారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. శనివారం మధ్యాహ్నం 2:45 గంటలకు ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 3:00 గంటలకు శంకుస్థాపన ప్రదేశానికి చేరుకుంటారు. సాయంత్రం 6:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రాజెక్టుతో భారతదేశ క్వాంటం విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించేందుకు మార్గం సుగమం కానుంది.

**రాష్ట్ర భవిష్యత్‌కు మైలురాయి**

అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ, రాష్ట్రానికే కాక దేశానికే ఒక మైలురాయిగా నిలవనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారతదేశపు మొట్టమొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడంలో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి వంటి దిగ్గజ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ వ్యాలీ కేవలం ఒక భవన సముదాయంగా కాకుండా, ఒక సంపూర్ణ సాంకేతిక పర్యావరణ వ్యవస్థగా అభివృద్ధి చెందనుంది. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్ వంటి అత్యాధునిక రంగాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇది కేంద్రంగా మారుతుంది.

దీని ద్వారా ప్రపంచ స్థాయి పరిశోధన సంస్థలు, గ్లోబల్ టెక్నాలజీ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడం, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం సాధ్యమవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

**సామాన్యుడికి ప్రయోజనాలు**

క్వాంటం టెక్నాలజీ కేవలం శాస్త్రవేత్తలకే పరిమితం కాదని, దాని ఫలాలు సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు తీసుకువస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఉదాహరణకు, ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతమై కొత్త ఔషధాలు త్వరగా అందుబాటులోకి వస్తాయి. వ్యాధుల నిర్ధారణ మరింత కచ్చితంగా మారుతుంది. వ్యవసాయ రంగంలో వాతావరణాన్ని, వర్షపాతాన్ని కచ్చితంగా అంచనా వేయడం ద్వారా రైతులు ప్రయోజనం పొందుతారు. అలాగే, బ్యాంకింగ్, డిజిటల్ లావాదేవీల భద్రత మరింత పటిష్టమవుతుంది. ఈ ఏడాది ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్ కల్లా క్వాంటం కంప్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐటీ విప్లవానికి సిలికాన్ వ్యాలీ ఎలా కేంద్రంగా నిలిచిందో, భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్ల తయారీకి, పరిశోధనలకు అమరావతి గ్లోబల్ హబ్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు.

# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు

- మొదటి పేజి తరువాయి

నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం

ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేసేందుకు 903 మంది సీనియర్ నాయకులను నియమించినట్లు లోకేశ్ వెల్లడించారు. “ప్రతి నాయకుడు బూత్‌కు కనీసం ఒక రోజు కేటాయించి, అక్కడి పరిస్థితులను తెలుసుకుని, పార్టీ బలోపేతానికి నివేదిక ఇవ్వాలి. ఇకపై బూత్ పనితీరు ఆధారంగానే రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో పదవులు దక్కుతాయి,“ అని ఆయన స్పష్టం చేశారు. పసుపు జెండా కోసం ప్రాణాలు త్యాగం చేసిన అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని అన్నారు.

**కూటమి ప్రభుత్వ ఘనతలను వివరించాలి**

“దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌ది. విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. అమరావతి, పోలవరం పనులు వేగవంతం చేశాం. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం,“ అని లోకేశ్ తెలిపారు. రూ.4 వేల పింఛను, తల్లికి వందనం, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, 16 వేల టీచర్ పోస్టుల భర్తీ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.

**కూటమిలో విడాకులు ఉండవు**

“రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15 ఏళ్లు కలిసికట్టుగా ముందుకు వెళితేనే అభివృద్ధి సాధ్యమని పవనన్న చెప్పారు. మన కూటమిలో విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు ఉండవు. ఏవైనా సమస్యలుంటే మూడు పార్టీలు కూర్చొని చర్చించుకుంటాయి. వైసీపీ మన మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుంది, అందరూ అప్రమత్తంగా ఉండాలి“ అని లోకేశ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

- మొదటి పేజి తరువాయి

రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు.

కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు.

రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓడిపోయాక కోర్టుకొస్తారా?

ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన ‘జన్ సురాజ్‘ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేసి, కొత్తగా పోలింగ్ నిర్వహించాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. పాట్నా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ, పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లుగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. జన్ సురాజ్ తరఫున సీనియర్ న్యాయవాది చందర్ ఉదయ్ సింగ్ వాదనలు వినిపించారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ ‘ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన‘ కింద మహిళలకు రూ.10,000 చొప్పున పంపిణీ చేసిందని, ఇది ఓటర్లను ప్రలోభపెట్టడం, లంచం ఇవ్వడం కిందకే వస్తుందని ఆరోపించారు. తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న బీహార్‌లో ఇలాంటి పథకం ద్వారా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొన్నారు.

ఈ వాదనలపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. “మీకు ఎన్ని ఓట్లు వచ్చాయి? ప్రజలు తిరస్కరించిన తర్వాత ఉపశమనం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారా?“ అని ఘాటుగా ప్రశ్నించింది. ఈ పథకంపై అభ్యంతరం ఉంటే సరైన సమయంలోనే సవాల్ చేయాల్సిందని అభిప్రాయపడింది. మొత్తం ఎన్నికల ప్రక్రియను రద్దు చేయాలని కోరడం సరికాదని వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా ఉచిత పథకాలపై దాఖలైన ఇతర పిటిషన్లపై విచారణను కొనసాగిస్తామని

స్పష్టం చేసిన ధర్మాసనం, ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీ వేసిన ఈ పిటిషన్‌ను మాత్రం విచారించలేమని తేల్చిచెప్పింది. పిటిషనర్ సదుద్దేశాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొంది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయవాది పాట్నా హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతి కోరగా, ధర్మాసనం అంగీకరించింది.


## వేలము ప్రకటన

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) వారి కోర్టు, మచిలీపట్నం**

**ఇ.పి.నెం.17/2024, ఓ.యస్ .నెం. 191/2022**

బిట్వీన్

బొందలపాటి రామకృష్ణారావు — డి.హెచ్.ఆర్.

ఎదిరి

బొందలపాటి రాజమ్మ మరియు ఇతరులు — జె.డి.ఆర్స్...

పై నెంబరు అమలులో జె.డి. ఆర్స్ తాలూకు యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తుకాబడిన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టువారు ది. 23-02-2026వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారిచే వేలం జరుపబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు కోర్టువారి ఎదుట పై తేదీన ఉదయం గం.10.30 ని॥లకు హాజరై వేలం పాటలో పాల్గొనవచ్చును.

అయిటం నెం.1- కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం-1 లో య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు - బొందలపాటి లక్ష్మి గారి భూమి,
దక్షిణ - బొందలపాటి భానుచంద్ గారి భూమి,
పడమర - రావి కస్తూరిబాయి గారి భూమి,
ఉత్తర - బొందలపాటి భానుచంద్ గారి భూమి
యీ హద్దుల మధ్య య. 0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి మరియు

అయిటం నెం. 2 - కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం-1 లో య. 0-47 సెంట్లు ఆర్.యస్. నెం. 916-1-ఎం లో య. 0-26 సెంట్లు వెరశి రెండు నెంబర్ల దాఖలా య. 0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు - బొందలపాటి లక్ష్మి గారి భూమి
దక్షిణ - ముగుగునీటి కాలువ
పడమర - బొందలపాటి భానుచంద్ మరియు బొందలపాటి రాజమ్మ గార్ల భూమి.
ఉత్తర - బొందలపాటి భానుచంద్ గారి భూమి

యీ హద్దుల మధ్య య.0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి మరియు

అయిటం నెం.3- కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం లో య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు - బొందలపాటి లక్ష్మి గారి భూమి,
పడమర - మురుగునీటి కాలువ,
ఉత్తరము - రావి కస్తూరిబాయి గారి భూమి.
దక్షిణ - బొందలపాటి రాజమ్మ గారి భూమి,
యీ హద్దుల మధ్య య. 0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి.
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు ఏమియు లేవు.

మూడు అయిటములు కలపి డి.హెచ్.ఆర్. విలువ - రు. 20,00,000/-
అమీనా విలువ -0.42,00,000/-
ఎస్.ఆర్.ఓ. విలువ - రు. 41,49,500/-

వేలం వాయిదా తేదీ - 23-02-2026
ఫర్దర్ హియరింగ్- 02-03-2026
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

**ఎస్. శ్రీనివాస్,**
డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
రేపల్లె
సెల్. నెం: 9347076161


# రుణ గ్రహీతలకు ఊరట.. కీలక వడ్డీ రేట్లు యథాతథం

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. పాలసీ రెపో రేటును ప్రస్తుతమున్న 5.25 శాతం వద్దే కొనసాగించాలని ద్రవ్య పరపతి కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. దీంతో పాటు తమ ‘న్యూట్రల్ మానిటరీ పాలసీ‘ వైఖరికే కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. దేశ ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ అంచనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ తెలిపారు. గత డిసెంబర్ సమావేశం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రతికూలతలు పెరిగినప్పటికీ, ప్రభుత్వం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వ్యవస్థకు సానుకూలంగా ఉన్నాయని ఆయన అన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే, వృద్ధికి ఆటంకం కలగకుండా సమతౌల్యం పాటించడమే ‘న్యూట్రల్‘ వైఖరి ఉద్దేశమని వివరించారు. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని, ఆర్బీఐ నిర్దేశించిన సహన పరిమితి కంటే తక్కువగా ఉందని మల్హోత్రా పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాలకు సీపీఐ ద్రవ్యోల్బణ అంచనాలను వరుసగా 4 శాతం, 4.2 శాతానికి సవరించినట్లు తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలు ఆశాజనకంగా ఉన్నాయని, దేశీయ అంశాలే దీనికి కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. గత డిసెంబర్‌లో జరిగిన సమీక్షలో వృద్ధిని ప్రోత్సహించేందుకు ఆర్బీఐ రెపో రేటును 5.5 శాతం నుంచి 5.25 శాతానికి (25 బేసిస్ పాయింట్లు) తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆగస్టు, అక్టోబర్‌లలో రేట్లను స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం రేట్లలో మార్పు లేనందున గృహ, వాహన రుణాలతో సహా ఇతర రుణాలపై వడ్డీ రేట్లు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదు.

# తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

- మొదటి పేజి తరువాయి

జనసేన ప్రకటించింది. ఏపీలో రాజకీయ పరిణామాలు, పవన్ వ్యక్తిగత కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం. మరోవైపు, మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన నేతలతో ఈ ఉదయం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల గురించి వారితో పవన్ చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇంచార్జి శంకర్ గౌడ్, రాజలింగం, సాగర్ (ఆర్కే నాయుడు) తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఇస్లామాబాద్ లో భారీ పేలుడు... 69 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

మసీదు ప్రధాన ద్వారం వద్ద పేలుడు సంభవించింది. ఈ పేలుడు వల్ల సమీపంలోని భవనాలు, కిటికీలు కూడా పగిలిపోయాయి. పేలుడు అనంతరం నగరంలో నగరవ్యాప్తంగా ఎమర్జెన్సీని ప్రకటించినట్లు ఇస్లామాబాద్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు. ముఖ్యమైన ప్రదేశాల్లో భద్రతా సిబ్బంది విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారిని పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పాలీక్లినిక్ ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని, పలువురు మృతి చెందారని అన్నారు. ఆత్మాహుతి దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

# హిందూపురంలో కాల్పుల కలకలం..

- మొదటి పేజి తరువాయి

నాగేంద్ర అనే రౌడీషీటర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో బుల్లెట్ నాగేంద్ర కాలిలోకి దూసుకెళ్లి, అతను తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, నాగేంద్రను అరెస్ట్ చేసేందుకు సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవి వెళ్లగా, అతను వారిపై కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి తప్పించుకుని పారిపోతుండటంతో, ఆత్మరక్షణ కోసం సీఐ ఆంజనేయులు అతనిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. నిందితుడు నాగేంద్రపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కలిపి సుమారు 90 కేసులు ఉన్నాయి. గతంలో హిందూపురంలో అత్తాకోడళ్లపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసులో కూడా ఇతను ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. చాలాకాలంగా తప్పించుకు తిరుగుతున్న నాగేంద్ర కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది. బుల్లెట్ గాయంతో పట్టుబడిన నాగేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత జనవరిలో నిర్వహించిన డ్రాగన్ పడవల పోటీలు జగ్గన్న తోట ప్రభల ఉత్స వం అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాలు దిగ్విజయంగా నిర్వ హించినందుకు వివిధ శాఖ ల అధికారులను జిల్లా కలె క్టర్ ఆర్ మహేష్ కుమార్ మనస్ఫూర్తిగా అభినందించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో ఈ నెల 15న జిల్లావ్యాప్తంగా 6 ప్రాంతాలలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై మరియు జనవ రి మాసంలో నిర్వహించిన ఉత్సవాలలో అధికారులకు ఉత్పన్నమైన సమస్యలను ఎదురైన సవాళ్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉత్సవాన్ని శాంతియుత వాతావరణం లో భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తూ విజయవంతం కావించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా పోలీస్ రెవెన్యూ దేవాలయ ధర్మాదాయ శాఖలు ఉత్సవాలు నిర్వహణలో కీలకంగా వ్యవహరించి భక్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ఆయా ఆరాధ్య దేవుళ్ళ దర్శనాలను కల్పిస్తూ ఆశీర్వచనాలు పొందే విధంగా కృషి చేస్తూ ఉత్స వాలను సఫలీకృతం చేయాలన్నదే ప్రభుత్వం తరుపు లక్ష్యం అన్నారు. ఉత్సవాలలో మత కుల పరమైన విద్వేషాలు ఉత్ప న్నం కాకుండా ప్రతి దశలో శాంతియుతంగా వ్యవ హరించాలన్నారు. ఫ్లెక్సీలు రాజకీయ నాయకులతో ముద్రించడం, ప్రద ర్శించడంలో ఉత్పనమవు తున్న సంఘర్షణ లను నిలువరించాలన్నారు. ప్రభుత్వ పరంగా ఉన్న ప్రోటో కాల్ నిబంధనలు ఫ్లెక్సీ పై రాజ కీయ నాయకుల ఫోటోలు ముద్రించడంలో తప్పనిస రిగా పాటిస్తూ వివాదాలకు స్వస్తి పలకాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా డిఆర్ ఓ కే మాధవి ఆర్డిఓ లు పి. శ్రీకర్ దేవరకొండ అఖిల, డిఎస్పీలు మురళీమోహన్ టిఆర్ఎస్కే ప్రసాద్ జిల్లా అగ్నిమాపక విపత్తుల స్పందన అధికారి పార్ధ సారథి అధికారులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు అక్రమ మైనింగ్ కు చెక్ పెట్టిన అధికారులు.

**రాత్రి వేళల్లో నల్ల కంకర క్వారీల లో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న మాఫియా.**






**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** గత పది సంవత్సరములుగా రేయింబవళ్లు అడ్డూ అదుపు లేకుండా నిర్వహింపబడుతున్న ఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామం నుండి ఏ అన్నవరం వరకు గల ఆర్ అండ్ బి రహదారిని అనుకొని ఉన్న నల్ల కంకర క్వారీల అక్రమ మైనింగ్ కు ఎట్టకేలకు అధికారులు అడ్డుకట్ట వేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఏలేశ్వరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల ప్రజలు జనవరి 27న ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బుజ్జి రెడ్డి, కమిషన్ మెంబర్ గొర్లె సునీతలకు గిరిజనులు, స్థానికులు అక్రమ మైనింగ్ పై ఫిర్యాదు చేశారు. ఆమె స్పందించి పోలవరం జిల్లా, అడ్డతీగల మండలం తహసిల్దార్ ఎన్. దొరకయ్య కు ఫోన్ ద్వారా అక్రమ క్వారీ మైనింగ్ ల చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు తాసిల్దార్ గొంటువానిపాలెం కు చెందిన సర్వేనెంబర్ 207/1, 207/6 లలో నాలుగు క్వారీలు నిషేధిత ఫారెస్ట్ ఏరియాలో సుమారు 16 హెక్టార్లలో అక్రమమైనింగ్ 10 సంవత్సరములుగా (ప్రైవేట్ యాజమాన్యంలో)నిర్వహింపబడుతున్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈ మేరకు అడ్డతీగల తాసిల్దార్ విషయాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు, డిస్టిక్ డిస్టిక్ మైన్స్ అండ్ జియాలజీ ఏడి కి, పోలవరం జిల్లా రంపచోడవరం జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు. క్వారీలు ఫారెస్ట్ ఏరియాలో నిర్వహింపబడు తున్నాయని, ఏ విధమైన లీజులు క్వారీలకు లేవని, లారీలకు వే బిల్లులు లేకుండానే అక్రమంగా నిర్వహింపబడుతున్నాయని రెవెన్యూ అధికారులు నివేదించారు. దీంతో ఎట్టకేలకు జెసి అక్రమ క్వారీలను తక్షణమే నిలిపివేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. క్వారీలను నిలుపుదల చేసి అక్రమ మైనింగును అడ్డుకునేందుకు రెవెన్యూ అధికారులు జనవరి 29 నుంచి చర్యలకు పూనుకున్నారు. దీనిలో భాగంగా అక్రమ మైనింగ్ ప్రాంతాల్లో తమ రెవెన్యూ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. అయితే రెవెన్యూ యంత్రాంగం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ అక్రమ మైనింగ్ చేస్తూ ఖనిజ సంపదను దోచుకుంటున్నారు. ఈ విషయంలో మైనింగ్ అధికారులు , విజిలెన్స్, రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోకపోవడం విశేషం. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన ఆదాయం, అక్రమార్కుల పాలవడం వెనుక భారీ మొత్తంలో అధికారులకు, కొంతమంది నాయకులకు మామూళ్ళ రూపంలో అధిక మొత్తంలో డబ్బులు చేరుతున్నా యని అందువల్లే అక్రమ మైనింగ్ మాఫియా రాజమార్గంలో రాత్రి వేళల్లో నల్ల కంకర క్వారీల లో మెటీరియల్ను దోచుకుంటున్నారు. దీంతో అధికారులు మాఫియా ఆగడాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, పది సంవత్సరాలగా ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ మాఫియా నుండి దోచుకుంటున్న సొమ్ములు రాబట్టి ప్రభుత్వ ఖజానాకు చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



# పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా


# రజక జాతిని అవమానిస్తే ఊరుకోం..

**ఏపీ రజక చైతన్య సేవా సంస్థ హెచ్చరిక**



**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 6 :** రజక జాతి ముద్దుబిడ్డ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ రజక చైతన్య సేవా సంస్థ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళా ప్రజాప్రతినిధి అని చూడకుండా, "జుట్టు పట్టుకుని బయటకు లాగుతాం" అంటూ పరుష పదజాలంతో మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కంపూడి రాజా వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిని ఉద్దేశించినవి కాదని, అవి మొత్తం రజక జాతిని అవమానించడమేనని పేర్కొన్నారు. ఒక రజక స్త్రీ అంటే వైసీపీ నేతలకు అంత చులకనా అని ప్రశ్నించారు. ఈ తరహా వ్యాఖ్యలు వైసీపీ నేతల దురహంకారానికి నిదర్శనమని, అధికారం పోయినా అహంకారం తగ్గని ఆ పార్టీ నాయకులు, బీసీ మహిళా ఎమ్మెల్యేలపై తమ పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక గౌరవప్రదమైన పదవిలో ఉన్న మహిళను, అదీ వెనుకబడిన వర్గాలకు చెందిన నేతను అంత నీచంగా మాట్లాడటం జక్కంపూడి రాజా అరాచక బుద్ధికి, సంస్కారహీనతకు పరాకాష్టని, వెంటనే జక్కంపూడి రాజా రజక జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిచో రజక సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి రజక బిడ్డ మాధవికి అండగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# సామూహిక ఎలుకల నిర్మూలనపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి.






**ఏరువాక వ్యవసాయ శాస్త్ర వేత్త,వెంకటనరసింహం.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 06:** సామూహిక ఎలుకల నిర్మూలనపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏరువాక వ్యవసాయ శాస్త్రవేత్త వెంకట నరసింహం, జగ్గంపేట వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు అన్నారు.

శుక్రవారం ప్రత్తిపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శరభవరంలో జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏరువాక వ్యవసాయ శాస్త్రవేత్త వెంకట నరసింహం,జగ్గంపేట వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు సామూహిక ఎలుకల నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలుకల జీవిత చరిత్ర అవి అవి చేసే నష్టాలు గురించి రైతులకు వివరించారు.రైతులందరూ విధిగా సామూహికంగానే ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు.ఎలుకల నిర్మూలనకు బ్రోమోడయోలిన్ మందును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని రైతులకు తెలియజేశారు.హెక్టారుకు పది గ్రాముల మందు సరిపోతుందని,10 గ్రాముల మందును 10 గ్రాముల నూనె 480 గ్రాములు నూకలు కలిపి మందు తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ దివ్య,ఏఈఓ వీరార్జునరావు,వ్యవసాయ సహాయకులు సాయి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా విష్వక్సేనస్వామి ఊరేగింపు

**ఆలమూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 06;**శనివారం నుంచి ప్రారంభంకానున్న చింతలూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా సాగాలని కోరుతూ శుక్రవారం గ్రామంలో విష్వక్సేనస్వామివారి ఊరేగింపు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. చింతలూరు పురవీధుల్లో స్వామి వారు తిరుచ్చి వాహనంపై ఊరేగారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గోవింద నామస్మరణతో చింతలూరు పరిసరాలు మారుమోగాయి.



# శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలన





**కాకినాడ/సామర్లకోట, పెన్ పవర్ ,ఫిబ్రవరి 06:**సామర్లకోటలోని చాళుక్య శ్రీ కుమార భీమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శుక్రవారం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ,పురపాలక,రోడ్లు భవనాలు,రెవిన్యూ,పోలీస్,మత్స్య, వైద్య ఆరోగ్యం,ఆర్డబ్ల్యూఎస్, అగ్నిమాపక, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.శివరాత్రి సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో చలువ పందిళ్లు, విద్యుత్ దీపాల అలంకరణ, మంచినీటి సదుపాయం,స్నాన ఘట్టాలు,దర్శన మార్గాలు,పారిశుద్ధ్యం,భోజన ఏర్పాట్లు, భద్రతా బందోబస్తు,విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు,స్వామివారి రథోత్సవం, సాధారణ భక్తులు మరియు వీఐపీల ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, బారికేడ్ల ఏర్పాటు, క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 13 నుంచి 18 వరకు జరగనున్న శివరాత్రి ఉత్సవాల్లో సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.దేవస్థానం కోనేరు, గోదావరి కాలువ స్నాన ఘట్టాలలో అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున, శివరాత్రికి ముందు రోజు మరియు అనంతర రోజు ఇరిగేషన్ శాఖ ద్వారా నీరు విడుదల చేయాలని సూచించారు. అలాగే కాలువలో ఉన్న తూటు, గుర్రపు డెక్క వంటి అవశేషాలను తొలగించి శుభ్రం చేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా దేవస్థానం వద్ద ఒక అంబులెన్స్తో పాటు అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు సమస్యలు తలెత్తకుండా ఆలయంలోని ఆర్ఓ ప్లాంట్ను పరిశీలించి సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు.

సామర్లకోట మున్సిపాలిటీ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని, భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తమ బాధ్యతలను గుర్తించి ప్రత్యేక దృష్టితో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి,డీఎస్పీ శ్రీహరి రాజు,కుమార భీమేశ్వర స్వామి దేవస్థానం ఈవో బి.నీలకంఠం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతీన్, డీఎంహెచ్ఓ డా.జె. నరసింహ నాయక్, మత్స్య శాఖ డీడీ కృష్ణారావు, సామర్ల కోట తహసీల్దార్ కె. చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఎం. శ్రీహరి జగన్నాథం, ఆర్ అండ్ బీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి లో నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం

- ఆత్రేయపురం మండలంలో 10వ తరగతి విద్యార్థులకు 'స్ఫూర్తి' ప్రేరణ కార్యక్రమం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి6 :**ఆత్రేయపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో 'స్ఫూర్తి' ప్రేరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారులు 1ఁ2 పి.వి. ప్రసాదరావు, సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న రైజింగ్ స్టార్స్ (గైడెన్స్ అవసరమైన) 102 మంది విద్యార్థులకు విషయ నిపుణుల ద్వారా పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించేందుకు అవసరమైన సూచనలు అందించారు. రానున్న ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధం కావాలో నిపుణులు వివరించారు.విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, రోజువారీ డైలీ టెస్టులకు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు.వచ్చే ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు

ప్రభుత్వ పాఠశాలల నుండి 213 మంది బాలురు, 221 మంది బాలికలు

ప్రైవేట్ పాఠశాలల నుండి 90 మంది బాలురు, 85 మంది బాలికలు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విషయ నిపుణులు కె. బాలకృష్ణ (తెలుగు), పి. శివానందం (హిందీ), ఏ. నాగలక్ష్మి (ఆంగ్లం), ఏ. వెంకటేశ్వరరావు (మ్యాథ్స్), యు.వి. వెంకట్రావు, ఎన్. సుమన్ (పి.ఎస్) పాల్గొన్నారు.

అలాగే కె.ఎస్.వి. కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పరిమళ కుమారి, సూరిబాబు, వంశీకృష్ణ, కృష్ణారెడ్డి, ప్రకాష్, సోమశేఖరం, ఉపాధ్యాయులు దొరబాబు, ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, ఎం.ఐ.ఎస్. రాంబాబు, సి.ఆర్.పి.లు రాజేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి తిరుమలలో కీలక నిర్ణయాలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి6:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సమావేశం శుక్రవారం ఆలయం వద్ద జరిగింది. దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయ నిర్మాత శ్రీ శ్రీ శ్రీ పినపోతు గజేంద్రుడు, శ్రీ శ్రీ శ్రీ రాజా వత్సవాయి తిమ్మగజపతి మహారాజు విగ్రహాల ఏర్పాటుకు పాలకమండలి ఆమోదం తెలిపింది.రూ.200 టికెట్ దర్శనం చేసుకునే భక్తులకు ఉచితంగా ఒక లడ్డు ప్రసాదం అందజేయాలని నిర్ణయించారు. శనివారం రోజున రూ.1,116 టికెట్ తీసుకునే భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించేందుకు ఆమోదం తెలిపారు. అలాగే దేవస్థానానికి వివిధ సేవల నిమిత్తం రూ.10,116 విరాళం ఇచ్చే భక్తులకు స్వామివారి చిన్న చిత్రపటం అందజేయాలని తీర్మానించారు.ఈ సమావేశంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# నవాబుపేట పంచాయతీ కార్యదర్శికి అవార్డు

**నూరు శాతం పన్నులు వసూళ్ళు చేసినందుకు.**



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 06;**నూరు శాతం ఆన్ లైన్ లో ఇంటి పన్నులు వసూళ్ళు చేసినందుకుగాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం నవాబుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి వాతాడ హనుమ కు ఉత్తమ సేవా అవార్డు ఇచ్చారు. అమలాపురంలో జరిగిన జిల్లా సమీక్ష సమావేశం లో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ వి. నాగార్జున సాగర్ ఈ అవార్డును అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 11 గ్రామ పంచాయతీలు నూరు శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేశాయి. అయితే వీటిల్లో నవాబుపేట గ్రామపంచాయతీ జనవరి 8 నాటికే ఈ పన్నులు వసూళ్ళు చేసినందుకు గాను కార్యదర్శి హనుమ ను ప్రత్యేకంగా అభినందించి ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శాంత లక్ష్మి, ఆలమూరు ఎంపీడీవో ఎ. రాజు తదితరులు ఉన్నారు

# జగన్మోహిని కేశవ స్వామి వారి క్షేత్రపాలకులైన శ్రీ గోపాల స్వామి లక్ష తులసి పూజా మహోత్సవం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 6:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి క్షేత్రపాలకులైన శ్రీ గోపాల స్వామి వారికి లక్ష తులసి పూజా మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ పూజా మహోత్సవానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

కార్యక్రమంలో ముందుగా ఆలయ ఆచార్యులు ఖండవల్లి శేషాచార్యులు , వాడపల్లి సీతారామాచార్యులు, ఆలయ వేద పండితులు అవదాని విశ్వక్సేన పూజ నిర్వహించి, అనంతరం పుణ్యాహవాచకం, మండపారాధన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కలశ పూజ జరిపి, శ్రీ గోపాల స్వామి వారికి విశేష అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో మారుమ్రోగింది. స్వామివారి పూజా కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వి వెంకట రమణమూర్తి దంపతులు పాల్గొని

అభిషేకానంతరం స్వామివారికి బాలభోగం సమర్పించి, లక్ష తులసి పూజను అత్యంత భక్తి భావంతో నిర్వహించారు. తులసి దళాలతో స్వామివారిని అలంకరించగా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం శాంతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి లోక కళ్యాణార్థం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కార్యక్రమం ముగింపుగా శాంతి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాద ఏర్పాట్లు చేశారు.



ఈ లక్ష తులసి పూజా మహోత్సవం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు భక్తుల మనసుల్లో భక్తి, శాంతి భావాలు వెల్లివిరిశాయని స్థానికులు పేర్కొన్నారు.


# కాకినాడ జిల్లాలో రబీ (దాళ్వా) సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉంది

**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**కాకినాడ జిల్లాలో దాళ్వా 2025--26 సీజన్‌లో అన్ని రకాల పంటలకు గాను మొత్తం 35,576 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నట్లు అంచనా వేయబడింది.ఫిబ్రవరి 2026 వరకు 32,613 ఎంటి ఎస్ యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు జిల్లాకు 25,404 ఎంటి ఎస్ సరఫరా చేయడం జరిగింది. కాగా 06-02-2026 నాటికి జిల్లాలో మొత్తం 4,603 ఎంటి ఎస్ యూరియా అందుబాటులో ఉంచడం జరిగింది.ప్రస్తుతం జిల్లాలోని నిల్వలు ఈ విధంగా ఉన్నాయి:ప్రైవేటు రిటైల్ డీలర్ల వద్ద -- 2,607 ఎంటి ఎస్ పీఏసీఎస్ (పిఏసిఎస్) వద్ద -- 587 ఎంటి ఎస్ రైతు సేవ కేంద్రాలలో -- 1,116 ఎం టి ఎస్ప్రైవేటు హోల్‌సేల్ డీలర్ల వద్ద -- 34 ఎం టి ఎస్ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద

-- 259 ఎం టి ఎస్ మొత్తం కలిపి 4,603 ఎంటీఎస్ యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది.జిల్లాలో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని, యూరియా సరఫరా సంతృప్తికరంగా కొనసాగుతోందని తెలిపారు. రాబోయే పంట కాలంలో కూడా యూరియాకు కొరత ఉండదని స్పష్టం చేశారు.రైతు సోదరులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో బస్తాలపై ముద్రించిన ఎం.ఆర్.పీ ధరలను పరిశీలించి, దాని ప్రకారమే చెల్లింపులు చేయాలని, తప్పనిసరిగా డీలర్ నుండి రసీదు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ సూచించింది.అలాగే సాంకేతికంగా అభివృద్ధి పరచిన నానో యూరియా, నానో డి.ఏ.పీ ఎరువులను కూడా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం రైతు సేవ కేంద్రాలలో 619 లీటర్ల నానో యూరియా నిల్వలో ఉందని చెప్పారు.ఇవి సాంప్ర దాయ ఎరువులకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయమని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు వీటినిప్రోత్సహిస్తున్నాయని

పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, సరఫరాను మళ్లించినా, లేదా ఎం.ఆర్.పీ కంటే అధిక ధరలకు విక్రయించినా, వారి లైసెన్సులు రద్దు చేసి, ఎరువుల నియంత్రణచట్టం--1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ హెచ్చరించారు.

# జాతీయ మహిళల గుండె ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**జాతీయ మహిళల గుండె ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక టీం ఆసుపత్రిలో గుండె వ్యాధుల వైద్య నిపుణులు డా. ఆదినారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. ఆదినారాయణ మాట్లాడుతూ మహిళలు తమ గుండె ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరమన్నారు. గుండె జబ్బులు పురుషులకే వస్తాయన్న అపోహను తొలగించుకోవాలని, మహిళల్లో కూడా గుండె సంబంధిత వ్యాధులు ప్రధాన ఆరోగ్య సమస్యగా మారుతున్నాయని తెలిపారు.ఏ పని చేయకపోయినా అధిక నీరసం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కొద్దిదూరం నడిచినా ఆయాసం రావడం, ఛాతీ నుంచి పైకి లేదా వెనుకకు నొప్పి పాకడం, అజీర్తి లేదా వాంతులు వచ్చేలా అనిపించడం (గ్యాస్ సమస్యగా పొరబడకూడదు), చల్లని వాతావరణంలో కూడా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. గుండె ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా చిన్నపాటి అనుమానం ఉన్నా తక్షణమే వైద్య సలహా తీసుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్య దంత వైద్యశాల అధినేత డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడమే గుండె వ్యాధులను నివారించే మార్గమన్నారు. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, ఉప్పు మరియు నూనె వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం లేదా యోగా చేయడం అలవాటు చేసుకోవాలని, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని చెప్పారు. అలాగే రక్తపోటు, షుగర్ స్థాయిలు, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం పకడ్బందీగా అమలు చేయాలి

**నగదు రహిత వైద్యం అందించకపోతే కఠిన చర్యలు -- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**ప్రభుత్వం అమలు చేస్తున్న డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకంను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ స్పష్టం చేశారు. ఈ పథకం కింద రోగులకు తప్పనిసరిగా నగదు రహిత వైద్యం అందించాలని, అందించని పక్షంలో సంబంధిత ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ జిల్లా డిసిప్లినరీ కమిటీ సమావేశంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంబంధిత అధికారులతో కలిసి పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు.డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పేషెంట్ల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసినందుకు ఏడు ఆసుపత్రులకు జరిమానా (పెనాల్టీ) విధించినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ ఆసుపత్రిలో నైనా డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవల కింద చికిత్సను నిరాకరిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి ఘటనలపై ఫిర్యాదులు వస్తే వెంటనే నమోదు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు

డి.ఎం.హెచ్.ఓ డా. జె. నరసింహ నాయక్,డి.సి.హెచ్.ఎస్. డా. కె. మహేశ్వర రావు,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ -- డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ డా. పి. రాధాకృష్ణ,డిస్ట్రిక్ట్ మేనేజర్ -- డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ కె. నవీన్, ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

# కిర్లంపూడి నుండి సైకిల్ పై కాశీ యాత్రకు కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యుడు పయనం.

**-కోరంగ శ్రీను సైకిల్ యాత్రకు కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులు మెండుగా ఉండాలి.**

**-కిర్లంపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు నైదాన రఘు ( బాబ్జి)పలువురు సభ్యులు.**







**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 06:** మండల కేంద్రమైన కిర్లంపూడి వాకర్స్ క్లబ్ సభ్యుడు కోరంగ శ్రీను ,కాశీ విశ్వేశ్వర స్వామిని, అన్నపూర్ణాదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకునేందుకు కిర్లంపూడి నుండి కాశీకి సైకిల్ యాత్రపై బయలుదేరాడు. దీంతో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట మూర్తి ఆదేశాలతో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నైదాన రఘు (బాబ్జి )ఆధ్వర్యంలో పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు కోరంగ శ్రీను ఇంటికి వెళ్లి కాశీకి సైకిల్ పై యాత్ర సాహసోపేతమైన నిర్ణయమని, ధైర్యంగా వెళ్లి కాశీ విశ్వేశ్వర స్వామిని, అన్నపూర్ణ దేవి అమ్మవారిని దిగ్విజయంగా దర్శించుకుని, వారి ఆశీస్సులు మెండుగా పొందాలని శ్రీనుకు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు గొడే శేఖర్, పెనగంటి గోవిందు, దాడి కాశీ, డాక్టర్ రాంబాబు, డాక్టర్ మహేష్, పువ్వల స్వామి,కొలిమల్ల నూకరాజు, రాపేటి సుబ్బారావు,వేమన సత్యన్నారాయణ, జొన్నకూటి నాగేశ్వరావు, కోరంగి శ్రీను కుటుంబ సభ్యులు,పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇర్రిపాకలో దివ్య కళ్యాణోత్సవాలు





**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో శనివారం నుంచి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగుతుంది. ఆదివారం ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతాలు, సాయంత్రం 6గంటల నుండి శ్రీ సత్యదేవుని కళ్యాణం, సోమవారం సాయంత్రం 6గంటల నుండి శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి మహోత్సవములకు భక్తులు భారీగా హాజరై కనులారా తిలకించాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తన స్వగ్రామైన ఇర్రిపాకలో ఏలేరు నది తీరాన సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో స్వామి వార్ల దివ్య కళ్యాణానికి సుప్రసిద్ధ వేదపండితులు వస్తున్నారన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. మొదటి రోజు శ్రీ శ్రీనివాస కళ్యాణానికి టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. రెండవ రోజు ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతం జరగనున్నదని ఈ వ్రతంలో దంపతులతో కలిసి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. మూడవరోజు శ్రీశైలం వేద పండితులచే శ్రీ శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనున్నదని ఈ కళ్యాణాన్ని కనులారా తిలకించాలని ఎమ్మెల్యే నెహ్రూ భక్తులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఇర్రిపాక ఏలేరు నదీ తీరం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఇక్కడున్న ఆలయాలను దత్తత తీసుకోవడం జరిగిందని ఇది మంచి శుభ పరిణామమని ఎమ్మెల్యే అన్నారు.



## జిల్లా వ్యాప్తంగా సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం





**- రైతులకు ఉచితంగా మందు పంపిణీ**

**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సీనియర్ టీడీపీ నాయకుల సమక్షంలో రైతులకు ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక, సీనియర్ టీడీపీ నాయకులు తోట కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ మాత నాగరాజు, మెప్మా డైరెక్టర్ సామినేని పద్మావతి,గరగ రాంబాబు, వనమాడి కొండబాబు, చీకట్ల చిన్నా,నీలం నరసింహ మూర్తి, వీఆర్ఓ శ్రీనివాసు,వినయ్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోలంక గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ పిలుపు మేరకు కోలంక రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో, కోలంక సొసైటీ ఆవరణలో "సామూహిక ఎలుకల నివారణ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులందరికీ ఎలుకల మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగ సత్య సాయి ప్రసన్న, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ గౌడ్ ఇంటిపై దాడిని ఖండించిన జై గౌడ సేన



**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 6:** మాజీ మంత్రి జోగి రమేష్ గౌడ్ నివాసంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ జై గౌడ సేన నాయకులు శుక్రవారం ఆయన గృహం వద్దకు చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ఈ దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి జై గౌడ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వంక రామకృష్ణ గౌడ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ మంత్రి జోగి రమేష్ గౌడ్‌పై జరిగిన దాడి వ్యక్తిగతంగా కాకుండా గౌడ సమాజం మొత్తంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం మట్ట అనిల్, అంగర కిషోర్‌తో పాటు జై గౌడ సేనకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారు జోగి రమేష్ గౌడ్‌కు సంఘీభావం తెలుపుతూ ఆయనకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## సామూహికంగా ఎలుకల నివారణతో పంట నష్టాన్ని నివారించండి : వ్యవసాయ అధికారి వి.అశోక్



**కాజులూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** వరి చేలల్లో పంట నష్టానికి కారణమవుతున్న ఎలుకల నివారణకు రైతులందరూ సామూహికంగా చర్యలు చేపడితేనే సమర్థవంతమైన ఫలితాలు సాధించవచ్చని కాజులూరు మండలం వ్యవసాయ అధికారి వి. అశోక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండల పరిధిలోని 21 రైతు సేవా కేంద్రాలలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాజులూరు మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రాయితీపై కేటాయించిన 84 కిలోల బ్రోమోడయోలోన్ ఎలుకల మందును మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు సమష్టిగా ఎలుకల నివారణ చేపడితేనే ప్రభావవంతంగా నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రోమోడయోలోన్ మందుతో ఎలుకల ఎరను తయారు చేసే విధానాన్ని రైతులకుప్రాయోగికంగా చూపించారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఎలుకల మందును పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. అశోక్‌తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొనగా, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## సామూహిక ఎలుకల నిర్మూలనతోనే అధిక దిగుబడులు



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 06:** సామూహిక ఎలుకల నిర్మూలనతోనే రైతులు అధిక దిగులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామూహిక ఎలుకల నిర్మూల కార్యక్రమం పై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నాగం సుధామాధురి పాల్గొని మాట్లాడుతూ ఎలుకల జీవిత చరిత్ర అవి అవి చేసే నష్టాలు గురించి రైతులకు వివరించారు. రైతులందరూ విధిగా సామూహికంగానే ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు. ఎలుకల నిర్మూలనకు బ్రమోడయోలిన్ మందును ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని రైతులకు తెలియజేశారు. హెక్టారుకు పది గ్రాముల మందు సరిపోతుందని, 10 గ్రాముల మందును 10 గ్రాముల నూనె 480 గ్రాములు నూకలు కలిపి మందు తయారు చేసే విధానాన్ని రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆశపు బద్రి, ఉప సర్పంచ్ పాటంశెట్టి కృష్ణమూర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు హరిత పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం లో భాగముగా పారిశ్రామిక సందర్శన




**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 6**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం లో భాగముగా శుక్రవారం అనగా 06 -02 -2026 న విశాఖపట్నం లో వున్నా భారత దేశంలో వైద్య సాంకేతిక రంగంలో అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన ప్రధాన కేంద్రం ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్ మెడికల్ డివైజ్ సెక్టార్ని ఆదిత్య యూనివర్సిటీ ఆచార్యులు , ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ప్రొఫెసర్లు, విద్యావేత్తలు సందర్శించారని ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ నిట్టూరి నరేష్ కుమార్ గారిని కలుసుకుని, వారు అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ సదుపాయాలు, అత్యాధునిక యంత్రాలు మరియు వాటి వైద్య-పారిశ్రామిక అనువర్తనాల పై సవివరముగా వివరించారని ప్రత్యక్ష అవగాహన కల్పించారు అని మరియు ఈ పర్యటన అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యాలు మరియు పరిశోధన సామర్థ్యాలు మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుంది అని తెలియజేసారు.

# రజక జాతికి వైఎస్ జగన్, జక్కంపూడి రాజా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

-- టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు డిమాండ్




**రామచంద్రపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** రజక జాతి బిడ్డ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధా కరమని, ఇవి రజక జాతిని అవమానించినట్లేనని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక రజక మహిళ, ప్రజాప్రతినిధిని అవమానించేలా మాట్లాడటం సిగ్గుచేటని,ఇది వైసీపీ నేతల దురహంకారానికి నిదర్శన మన్నారు. ఇటువంటి వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘాలన్నీ ఐక్యంగా స్పందించి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రజక సంఘాల తరఫున వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు జక్కంపూడి రాజా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని రామారావు తెలిపారు. అలాగే వైసీపీ నేత అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై దుర్భాషలాడటం సభ్య సమాజం తలదించుకునే విషయమన్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన మహిళా ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు సరికాదని, వైసీపీ నాయకులు తమ ప్రవర్తన మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**రంపచోడవరం శాసనసభ్యురాలు శిరీష దేవి**

**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులు విద్యార్థులు కృషి చేయాలని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచించారు. శుక్రవారం స్థానిక ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలను ఆమె అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల తో మాట్లాడుతూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం ద్వారా భవిష్యత్తుకు నాంది వేసుకోవాలన్నారు. అలాగే వసతి గృహంలో అందుతున్న పలు సదుపాయాల గురించి విద్యా బోధన గురించి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది అడిగారు. ఆమె వెంట ఎంపీడీవో లక్ష్మణరావు ,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ఉన్నారు

# సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించండి



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6 :** ఏళ్ల తరబడి పరిష్కారం కానీ మా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని ఇర్రిపాకలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మెనూ పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.చంద్రావతి, జగ్గంపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్ రత్నం, బి .సుజాత, కోశాధికారి రత్నం, వై వి రాజేశ్వరి, గంగభవాని, భూషణం, దేవి, జ్యోతి, శ్రీలక్ష్మి, రామలీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: కార్మిక సంఘాల నేతల పిలుపు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** స్థానిక మార్కెట్ వీధి రెల్లి పేటలో వివిధ కార్మిక సంఘాల నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో లేబరు కోడ్ల రద్దుకై ఫిబ్రవరి 12వ తేదీ దేశవ్యాప్తంగా జరగబోయే చారిత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె వాల్ పోస్టర్లను ఆవిష్క రించారు.ఈ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రాగుల రఘువులు, అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు గంటా బాలరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కార్మికులుపోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వాటికి బదులుగా పారిశ్రామికవేత్తలకు బడా కంపెనీలకు ఉపయోగపడే విధంగా కేంద్రం లో మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చింది.ఈ కోడ్లను అమల్లోకి తీసుకురావాలని రాష్ట్రాలను ఆదేశించడంతో మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మికులకు వెన్నుపోటు పొడిచింది అసెంబ్లీలో చట్టం చేసింది.

ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులకు పని భారాన్ని పెంచిన కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ చంద్రబాబు ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా సమ్మె చేయతల పెట్టినట్లు ఆ సమ్మెకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబరు కోడ్ల వలన సమ్మె హక్కులు యూనియన్ నిర్మాణం చేసుకునే హక్కుకార్మికుల కోల్పోతారని ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని,గుర్తింపు కార్మికుల వేతనాలపై ఆంక్షలు పరిమితులను విధిస్తాయని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కోల్పోతారని యాజమాన్యాలు అనుకూలంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయని, కనీస వేతన హక్కును కూడా కోల్పోతారని,ఎనిమిది గంటల పని విధానం పోయి 10 గంటల పని విధానం తీసుకువస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు శ్రీ గుబ్బల ఆదినారాయణమూర్తి, భోగాపరపు వీర వెంకన్న, గుడుంపల్లి దుర్గాప్రసాద్, పగడాల సూరిబాబు, రేపల్లె రాజు, బంగారు అప్పారావు, ముత్యాల అప్పారావు, పోగాపరపు సింహాచలం, సోద ఆదిలక్ష్మి, సింగంపల్లి సత్యవతి గుర్రంపల్లి దుర్గాప్రసాద్ సింగంపల్లి సత్యవతి మంగళగిరి రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి రక్షణకు పోరాటాలు ఉధృతం చేయాలి : దడాల సుబ్బారావు



**కాజులూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 6:**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. 125 పని దినాలు అమలు కావాలంటే రూ.2.50 లక్షల కోట్ల బడ్జెట్ అవసరమని, అయితే కేవలం రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల గ్రామీణ కార్మికులకు పరిమిత పని దినాలే వచ్చే పరిస్థితి ఉందన్నారు.ఈ పథకం గ్రామీణ కార్మికుల్లో చైతన్యం పెంచిందని, కేంద్రం దీనిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేంద్ర విధానాలు రైతాంగంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు ఎం. రాజశేఖర్, వల్లు రాజబాబు ఫిబ్రవరి 23, 24 తేదీల్లో కలెక్టరేట్ వద్ద దీక్షలు చేపడతామని తెలిపారు. ఫిబ్రవరి 12న జరిగే కార్మిక సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు టేకుముడి ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి చట్టాన్ని వామపక్షాలు సాధించాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే అండగా జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటి -ఆర్డిఓ కె. మాధవి




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు వారికి అండగా నిలవడమే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రధాన ఉద్దేశమని ఆర్డిఓ కే మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం డివిజన్ స్థాయి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఆర్డిఓ అధ్యక్ష తన స్థానిక ఆర్డీవో కార్యాలయములో నిర్వహించారు. అట్రాసిటీ కేసులు పౌర హక్కుల ఉల్లంఘన బాధితుల పరిహారం దర్యాప్తులో పురోగతి వంటి అంశాలపై సమీక్షించారు. బాధితులు ఫిర్యాదు చేసిన కేసులలో పురోగతిని, విచారణ తీరును, నిందితులకు శిక్షపడేలా తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నమోదైన కేసుల ప్రస్తుత స్థితి, విచారణ పురోగతి, చార్జ్‌షీట్‌లు న్యాయ ప్రక్రియ బాధితులకు అందాల్సిన సహాయం బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన తక్షణ సహాయం, పరిహారం, పునరావాస చర్యల అమలుపై చర్చ జరిగిందన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరి ష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. సామాజిక సమానత్వం చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని కమిటీ అభిప్రాయపడిందన్నారు

పోలీస్, రెవెన్యూ, సంక్షేమ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు సమన్వయం వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, హత్యలు లేదా అత్యాచారాల సంఘటనలపై సత్వర న్యాయం అందించి బాధితులకు అండగా నిలవాలన్నారు ఈ కమిటీ లక్షిత వర్గాల పట్ల ఒక అదనపు రక్షణ పొరలా పనిచేసి బాధితులకు న్యాయం అందించాలన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల కు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా తనిఖీచేసి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికా రులను ఆదేశించారు. ప్రతి అంశానికి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు అత్యాచార కేసులను జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అట్రాసిటీ విచారణ వేగవంతం చేస్తూ కేసుల పరిష్కారానికై సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు ఎంపీడీవోలు పోలీసు ఎస్సైలు మానిటరింగ్ కమిటీ సభ్యులు సంక్షేమ శాఖల అధికారులు ఎన్జీవోలు జడ్పిటిసి ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వన్ టైం సెటిల్మెంట్ ను డ్వాక్రా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి.-కిర్లంపూడి ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 6**: కిర్లంపూడి మండలం వీరవరం కెనరా బ్యాంక్ పరిధిలో రుణాలు తీసుకుని దీర్ఘ కాలంగా చెల్లించని డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంకు వారు ఇచ్చిన అవకాశంతో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా చెల్లించి రుణ విముక్తి నుండి ఉపశమనం పొందడమే కాకుండా, బ్యాంకు వారికి సహకరించాలని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ మహిళా సంఘాల సభ్యులను కోరారు. వీరవరం కెనరా బ్యాంక్ పరిధిలో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని డ్వాక్రా సంఘాల మహిళలతో ఏపీఎం శరకణం వేదకుమారి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్ గణేష్, స్థానిక మేనేజర్ జి వి ఎస్ మణికంఠ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట రవి, తోట గాంధీ మాట్లాడుతూ దీర్ఘకాలంగా తీసుకున్న రుణాలు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా చెల్లించి బ్యాంకుకు సహకరించడమే కాకుండా, మరిన్ని రుణాలు డ్వాక్రా సంఘాల మహిళలకు ఇచ్చేందుకు బ్యాకులకు సహకరించాలని కోరారు.

# మనసును నియంత్రించుకోవడంతో భావోద్వేగాలను సానుకూలశక్తిగా మార్చుకోవచ్చు



**-మోటివేషనల్ స్పీకర్ బి కే శివాని**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**మనసును నియంత్రించుకో వడం ద్వారా ఒత్తిడి, ఆందో ళన, కోపం, నిరాశ వంటి భావోద్వేగాలను సానుకూల శక్తిగా మార్చుకోవచ్చ నన్న మోటివేషనల్ స్పీకర్ బి కే శివాని స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని ఇచ్చారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణము నందు ఇంటర్నేషన ల్ మోటివేషన్ స్పీకర్ ప్రసంగ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసంగ కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటు వంటి ప్రసంగాల ద్వారా మన ఆలోచనలే మన జీవితాన్ని నిర్మిస్తాయని పేర్కొంటూ, ఆలోచనల శుద్ధి ద్వారా వ్యక్తిగత జీవితం, కుటుంబ సంబంధాలు, వృత్తి జీవి తంలో విజయాన్ని సాధిం చవచ్చని వివరించారు..భావోద్వేగ శ్రేయస్సుపై బీకే శివానీ స్ఫూర్తిదాయక ప్రసంగం స్థానికంగా నిర్వహించి మానసిక ప్రశాంతతను చేకూర్చడం అభినందనీ యమన్నారు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బీకే శివానీ అమలాపురంలో నిర్వహించిన ప్రత్యేక కార్య క్రమం ఘనంగా విజయ వంతం గావించడం జరిగిందన్నారు కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు బ్రహ్మకుమారీస్ హార్మనీ హౌస్, అమలాపురం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో యువత, మహి ళలు, ఉద్యో గులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారన్నారుఈ సందర్భంగా బీకే శివానీ మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో భావోద్వేగ సమతుల్యత ఎంత అవసరమో వివరించారు. 27 సంవత్సరాలకు పైగా రాజయోగ ధ్యానం సాధన చేస్తున్న బీకే శివానీ, అవేకెనింగ్ విత్ బ్రహ్మకు మారీస్ టెలివిజన్ కార్యక్రమం ద్వారా కోట్లాది మందిని ప్రభా వితం చేసిన విషయాన్ని నిర్వాహకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. భావోద్వేగ ఒత్తిడి, డిప్రెషన్, సంబం ధాల మధ్య సమస్యలను అధిగమించేందు కు ఆమె ఇచ్చిన సందేశాలు ఎంతో మందికి మానసిక బలాన్ని ఇస్తాయన్నారు ఆమె సేవలకు గుర్తింపుగా 2019లో భారత ప్రభుత్వం నారీ శక్తి పురస్కారం ప్రదానం చేయగా, 2017 నుంచి వరల్డ్ సైకియాట్రిస్ట్ అసోసియేషన్ గుడ్‌విల్ అంబాసడర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నానని ఆమె తెలి పారు.కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు శ్రోతలు పూర్తి ఏకాగ్రతతో ప్రసంగాన్ని విన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్నవారు బీకే శివానీ ప్రసంగం తమ జీవి తంలో సానుకూల మార్పుకు దారి చూపిందని అభిప్రాయ పడ్డారు. ఇటువంటి భావోద్వేగ అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవస రమని పలువురు పేర్కొన్నా రు.ఈ కార్యక్ర మం సమయ పాలనతో, సజావుగా నిర్వ హించబడిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక భావోద్వేగ శ్రేయస్సు కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు బ్రహ్మ కుమారీస్ స్థానిక నిర్వాహకులు వెల్లడించారు. శివాని ఆంగ్ల ప్రసంగాలు మానసిక ప్రశాం తత, సానుకూల ఆలోచన, మరియు ఆత్మ సాధికారతపై దృష్టి పెడతాయన్నారు. ఆమె తరచుగా మన ఆలోచనలే మన వాస్తవికతను సృష్టి స్తాయని, భావోద్వేగాలను నియంత్రించడం ద్వారా కష్టాలను జయించవచ్చని బోధిస్తారన్నారు. ఇతరు లను మార్చడానికి బదులు, మనల్ని మనం మార్చుకోవడం ద్వారా సంబంధాలను మెరుగుప రుచుకోవచ్చని ఆమె నొక్కి చెబుతారన్నారు.దీ ఖ శివాని ఆంగ్ల ప్రసంగాలలోని పవర్ ఆఫ్ వన్ థాట్ ప్రతి ఉదయం సానుకూల ఆలోచనలతో ప్రారంభించడం, మన దైనందిన జీవితాన్ని మార్చగలద న్నా రు.ఆమె ప్రసంగాలు ముఖ్యంగా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సానుకూలంగా స్వీకరించడంపై ప్రేరణనిస్తాయన్నారు. బి కే శివాని బ్రహ్మ కుమారీల ప్రపంచ ఆధ్యాత్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ప్రేరణాత్మక వక్త మరియు ఆధ్యాత్మిక గురువని నిర్వాహకులు. తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు జాయింట్ కలెక్టర్ నిశాంతి దంపతులు ఆర్డిఓ కే మాధవి కిమ్స్ అధినేత చైతన్య రాజు మెట్ల రమణబాబు, మాజీ ఎంపీ చింతా అనురాధ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్, సివిల్ సప్లై రేషన్ షాప్ లపై ఆకస్మిక తనిఖీ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 6:**గండేపల్లి మండలంలో రేషన్ షాపులపై శుక్రవారం విజిలెన్స్ డి.ఎస్.పి, ఎస్ తాతారావు మరియు సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో షాపు నెంబర్ 042 70 29 షాపు తనిఖీ చేయగా 150 కేజీల బియ్యం తక్కువ వచ్చినట్టు గుర్తించారు, అలాగే షుగర్ 9 ప్యాకెట్లు తక్కువ రాగా షాప్ సీజ్ చేసి తాత్కాలిక రేషన్ పంపిణీ నిమిత్తం షాప్ నెంబర్ 5 డీలర్ కి అప్పగించినట్లు స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ తెలిపారు. సీజ్ చేసిన రేషన్ షాపు నిర్వాహకుడుపై సిక్స్ ఏ కేసు ఫైల్ చేసి జిల్లా కలెక్టర్ వారి కోర్టుకి తరలించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ తెలిపారు.

# జిల్లా అక్రిడేషన్ కమిటి సమావేశం



- **అక్రిడేషన్ కార్డులు మంజూరు**
- **జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమావేశం లో తొలిదశలో 299 మంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయుల అక్రిడేషన్ కార్డులు మంజూరుకు పోలీసు విచారణ అనంతరం ఆమోదించడం జరుగుతుందని జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సభ్యులతో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన ప్రతిపాదిత జాబితా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఖచ్చితత్వంతో రూపకల్పన చేసింది లేనిది పరిశీలించారు. కమిటీ సభ్యులతో జాబితాపై ఏమైనా సందేహాలు ఉన్నాయా అన్న కోణంలో ఆరాతీశారు. వారి అభిప్రాయం మేరకు విచారణ అనంతరం జాబితాను ఆమోదించి ,అక్రిడిటేషన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డిఐ పిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. దుర్గారావు దొర కమిటీ సభ్యులు చొల్లంగి అప్పాజీ, సుంకర ప్రసాద్, ఆచంట వెంకట్, పిల్లి శేఖర్, కాకిలేటి సూరిబాబు, పళ్ల బాబ్జీ, రంకిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గనిశెట్టి అరవింద్ ను సత్కరించిన జనసేన నాయకులు



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**ఇటీవల బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ యువనేత గనిశెట్టి అరవింద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో జనసేన నాయకులు కొర్లపాటి గోపి, సుంకర పేరయ్యానాయుడు, వలవల బాబి లు కలిసి అభినందనలు తెలిపారు.

# మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన

**పెద్దాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 6 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com


# శ్రీ జనార్ధన స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 06;**ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఆలయ విశిష్టతను పురస్కరించుకుని తాడేపల్లిగూడెం తో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఆలయ అర్చకులు అంగర భగవాన్ సాయి ఆచార్యులు వేద మంత్రోచ్చారాణల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయ విశిష్టతను స్థానిక కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రాచీన చరిత్ర కలిగి నారద మహామునిచే ప్రతిష్టించబడ్డ ఈదేవాలయ గొప్పతనాన్ని ప్రసార మాధ్యమాల్లో తెలుసుకుని ఆలయానికి తరలి వచ్చినట్లు భక్త మహిళలు వ్యాఖ్యానించారు. స్వయంభుగా వెలసిన జనార్ధన్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. నాలుగు శనివారాలు, నాలుగు ప్రదక్షిణలు తమను విశేషంగా ఆకట్టుకుందని భక్తులు తెలిపారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మహాశివరాత్రి ఉత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు





- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు
- జేసీ బచ్చు స్మరణ్ రాజ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6 :-** ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశపు మందిరంలో రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ, గ్రామీణ నీటిపారుదల, ఏపీఈపీడీసీఎల్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఎండోమెంట్స్ శాఖల అధికారులతో పాటు శివరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు జరిగే శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రంప శివాలయంతో పాటు గురబంద, పూతిగుంట, జడ్డంగి గ్రామాల్లోని శివాలయాలలో కూడా సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉత్సవాల కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా విస్తృత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఎం. సావిత్రి, డీఎంహెచ్ఓ పి. చరిత, తహసిల్దార్లు కే. సత్యనారాయణ, పి. బాలాజీ, వేణుగోపాల్, ఎంపీడీవో సాల్మన్ రాజ్, ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి. రమణ, డిప్యూటీ ఈఈలు భవాని, మల్లికార్జునరావు, సుబ్బారావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యప్రకాశరావు, ఈ. శ్రీనివాసరావు, ఆర్టీసీ డిపో మేనేజర్ చూచరిత మార్గరెట్, శివాలయ కమిటీ సభ్యులు పల్లాల వెంకటరమణారెడ్డి, పల్లాల విశ్వరెడ్డి, పల్లాల పందురెడ్డి, సారపు రాజేశ్వరి, కొమరం శాంతిరాజు, సిహెచ్ కర్నేంద్రబాబు, జె. సుందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి..



**– తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బోడా వెంకట్..**

**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** రాజానగరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం కోరుకొండ హరే రామ సమాజం నందు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడా వెంకట్,రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెద్దబాబు) హాజరయ్యారు.

అనంతరం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో బోడా వెంకట్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాను రెపరెపలాడించాలని కోరారు.

ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెద్దబాబు) మాట్లాడుతూ, రాజానగరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు అనుబంధ విభాగాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో జేష్ట సతీష్ బాబు ప్రధాన కార్యదర్శి, విల్లూరి రమేష్ , కొవ్వూరి శ్రీనివాసు, పట్నాల శ్రీనివాసు, గరగ శ్రీధర్, బివిఆర్ చౌదరి, ముప్పిడి శ్రీను, మోర్తా అబ్బులు, కొండా శ్రీను తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడింగొయ్యి గ్రామంలో రూరల్ వైసీపీ సంస్థాగత కమిటీల సమావేశం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సందర్భంగా పిడింగొయ్యి గ్రామం చెరువుగట్టు వద్ద సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు నియోజవర్గ కో-ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ, సంస్థాగత కమిటీల నిర్మాణంపై పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ప్రతి గ్రామానికి తిరుగుతున్నానన్నారు . పార్టీ నాయకులు , కార్యకర్తలు కూడా తమ వంతుగా కృషిచేసి గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు జగనన్న ఇచ్చిన సంక్షేమాలు వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కూడా ఇప్పుడు ఆ పథకాలను అమలు చేయడంలో విఫలం అయ్యిశీదన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న పరిస్థితులను వాళ్లకి తెలియ చెప్పాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో పొందిన లబ్ధిని ఈ ప్రభుత్వంలో కోల్పోయిన పథకాలను వాస్తావ పరిస్థితిని ప్రజలకు తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు,జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని, ప్రతి పథకాన్ని అమలు చేశారని చెప్పని పథకాలను కూడా అనేక ప్రవేశ పెట్టారని వాటిని అమలు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన పథకాలను కుడా అమలు చేయలేక పోతున్నారన్నారు .ఆయన ప్రతి సమావేశంలో కూడా రాష్ట్రం ఆర్ధికంగా వెనుకబడిందని అప్పుల పాలు అయ్యిశీదని ఎక్కడా అప్పు పుట్టడం లేదని నేను కూడా ఏమీ చేయలేక పోతున్నానని కుంటి సాకులు చెప్తున్నారని,ఎన్నికలకు ముందు సంపద సృష్టించి రాష్ట్రాన్ని ప్రగతి పధంలో నడిపిస్తానని ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పిన చంద్రబాబు ఎందుకు అందులో విఫలమవుతున్నారని ప్రశ్నించారులి...

ఈ కార్యక్రమంలో రేలంగి వీర వెంకట సత్యనారాయణ,వేముల యేసుబాబు,జాజుల శ్రీను,మద్దిల రమణ,సిరసపల్లి శంకర్రావు,దాసరి శివ,రేలంగి పెద్ద సత్యనారాయణ,బండి వెంకటరావు,కడలిరాంబాబు,మాదభత్తుల రాజు,సియాద్రి శిరీష,కామిరెడ్డి పెద్దకాపు,తిగిరెడ్డిశీను,అల్లంపల్లిశ్రీను,యజ్జల రాంబాబు,పల్లేటి చిన్న,రేలంగి సతీష్, పంచకట్ల నాగేశ్వరావు, కనకమహాలక్ష్మి,ఏరికే దుర్గారావు,ఇబ్రహీం భాష,కవులూరి చంటి తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 లక్షలతో పూలే అంబేద్కర్ భవన్ కు మరో ఫ్లోర్ నిర్మాణానికి శ్రీకారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** ప్రశాంతమైన వాతావరణంలో నిర్మిస్తున్న పూలే అంబేద్కర్ భవనం ప్రధానంగా బడుగు బలహీన వర్గాల యువతకు విద్యా అవకాశాలు కల్పించడానికి రూపొందించబడిందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ భవన్లో విద్యార్థులు చదువుకునేందుకు కొన్ని సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో రూ. 50 లక్షలతో మరో ఫ్లోర్ నిర్మించేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ టీడీపీ నాయకులు, బిసి, ఎస్సీ వర్గాల ప్రతి నిధులతో కలిసి శంకుస్థాపన చేసారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పిల్లలకు ఉచిత కోచింగ్, స్టడీ సర్కిల్లు ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యాలన్నారు. పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు నయనాల కృష్ణారావు, ఇన్నీసుపేట అర్బన్ బ్యాంక్ చైర్మన్ కోళ్ల బాబు, టీడీపీ నాయకులు మొకమాటి సత్యనారాయణ . గ్రౌండ్ ఫ్లోర్లో స్కిల్ సెంటర్ ఇప్పటికే పని పూర్తయ్యిందన్నారు. ఈ భవనం నిర్మాణం కోసం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి గతంలో రూ. 80 లక్షలు మంజూరు చేయగా , ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభ్యర్థన మేరకు మరో 50 లక్షలు కేటాయించారని వివరించారు. . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం...

- ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వేదికగా శుక్రవారం ప్రజాదర్బార్ జరిగింది. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే ఆనందరావు స్వయంగా స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా దర్బార్లో ప్రజల నుండి మొత్తం 112 అర్జీలు అందాయి. ఇందులో ప్రధానంగా రేషన్ కార్డులు, పెన్షన్లు, డ్రైనేజీ సమస్యలు, ఇంటి పట్టాల కొరకు, వ్యక్తిగత, ఆర్థిక సహాయం కోరుతూ వినతులు వచ్చాయి. వచ్చిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందరావు సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్క రించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు స్ఫూర్తితో నియోజకవర్గంలో పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, నాయకులు చొల్లంగి సాయిబాబు, పొలమూరి ధర్మపాల్, ముత్తాబత్తుల రమణ, భాస్కర్ల రామకృష్ణ, నడింపల్లి ఉదయబాబు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్.

-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 06:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలు, ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

బాధితులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేయగా, ఆమె ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద కుటుంబాలకు ఒక వరం.

-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపు ల సత్యప్రభ.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 06:**ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు ఒక వరమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.ప్రతిపాడు మండలం పెద శంకర్ల పూడి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలు కుటుంబాలకు రూ.25.6 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే సత్య ప్రభ చేతులమీదుగా అందజేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ,
వివిధ రకాల అనారోగ్యాలతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరంగా నిలుస్తోంది అన్నారు.
సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్య ప్రభకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీ20 ప్రపంచకప్ 2026.. అందరి కళ్లూ ఈ 10 మంది ఆటగాళ్లపైనే!

**రేపటి నుంచి టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం**

**భారత్, శ్రీలంక సంయుక్తంగా అందిస్తున్న ఆతిథ్యం**

**భారత్‌లో బ్యాటింగ్, లంకలో స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లు**

**టోర్నీ ఫలితాన్ని శాసించగల 10 మంది కీలక ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి**



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026కు రంగం సిద్ధమైంది. రేపటి నుంచి భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో ఈ మెగా టోర్నీ షురూ కానుంది. ఈసారి ప్రపంచకప్ వ్యూహాత్మకంగా ఎంతో భిన్నంగా ఉండనుంది. ఒకవైపు భారత్‌లోని బ్యాటింగ్ స్వర్గధామాలపై పరుగుల వరద పారే అవకాశం ఉండగా, మరోవైపు శ్రీలంకలోని నెమ్మదైన పిచ్‌లు స్పిన్నర్లకు, ఓపికతో ఆడే బ్యాటర్లకు పరీక్ష పెట్టనున్నాయి. ఈ పొట్టి ఫార్మాట్‌లో పవర్‌ప్లేలో చెలరేగడం, మిడిల్ ఓవర్లలో పరుగులను కట్టడి చేయడం, డెత్ ఓవర్లలో ఒత్తిడిని జయించడం వంటి కీలకమైన లక్షణాలే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశిస్తాయి. గతాన్ని చూస్తే, కొద్దిమంది ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనలే టోర్నమెంట్ గమనాన్ని మార్చేశాయి. ఈ నేపథ్యంలో ఈసారి ప్రపంచకప్‌లో తమదైన ముద్ర వేయగల 10 మంది ఆటగాళ్లపై ఓ లుక్ వేద్దాం.

**భారత ఆటగాళ్లు:**

టీమిండియా దూకుడుకు నిదర్శనం అభిషేక్ శర్మ. పవర్‌ప్లేను అవకాశంగా మలచుకుని బౌలర్లపై విరుచుకుపడతాడు.

ఇక, బిగ్ టోర్నీ స్పెషలిస్ట్ హార్దిక్ పాండ్యా ఒత్తిడిలో రాణించగల సామర్థ్యంతో జట్టుకు సంపూర్ణ సమతుల్యం అందిస్తాడు.

ఒకప్పుడు మిస్టరీ స్పిన్నర్‌గా పేరు తెచ్చుకున్న వరుణ్ చక్రవర్తి, ఇప్పుడు నియంత్రణ, వ్యూహంతో పవర్‌ప్లేలోనే వికెట్లు తీయగలడు.

బ్యాటర్ల ఆధిపత్యం నడిచే ఈ ఫార్మాట్‌లోనూ తన యార్కర్లు, వైవిధ్యమైన బంతులతో మ్యాచ్‌ను శాసించగల బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా.

**అంతర్జాతీయ స్టార్లు:**

ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తన దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి వ్యూహాలను చిన్నాభిన్నం చేయగలడు.

శ్రీలంక పిచ్‌లపై ఆ జట్టు స్పిన్ సంచలనం వనిందు హసరంగ అత్యంత ప్రమాదకారి. కీలక సమయాల్లో వికెట్లు తీయడమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ మెరుపులు మెరిపించగలడు.

దక్షిణాఫ్రికాకు క్వింటన్ డి కాక్ తన సొగసైన ఆటతో పవర్‌ప్లేలో ఆధిపత్యం చెలాయిస్తాడు.

ఇంగ్లండ్ దూకుడుకు ప్రతిరూపం ఫిల్ సాల్ట్.

ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు రషీద్ ఖాన్ బౌలింగ్‌లో వెన్నెముక కాగా, ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్, పేస్ బౌలింగ్‌తో జట్టుకు కీలకం కానున్నాడు.

మొత్తం మీద ఈ ప్రపంచకప్ శక్తికి, యుక్తికి మధ్య జరిగే పోరుగా నిలవనుంది. మార్చి 8 వరకు జరిగే ఈ టోర్నీలో ఏ జట్టు విజేతగా నిలుస్తుందో తెలియాలంటే, ఈ కీలక ఆటగాళ్ల ప్రదర్శనపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఒక్క ఓవర్ ఆటను మార్చే ఈ ఫార్మాట్‌లో వీరి ప్రదర్శన కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ బద్దలుకొట్టిన రికార్డ్స్ ఇవే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్, ఇండియా మధ్య జరుగుతున్న అండర్ 19 వరల్డ్ కప్ మ్యాచ్ యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ చెలరేగాడు. 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 సిక్సులతో 175 రన్స్ బాదాడు ఈ చిచ్చరపిడుగు. క్రీస్ లో అడుగు పెట్టినప్పటి నుంచి బ్యాట్ తో విజృంభించాడు సూర్యవంశీ. సూర్యవంశీ స్పీడ్ కి ఇంగ్లాండ్ బౌలర్లు ఏమాత్రం బ్రేకులు వేయలేకపోయారు.

కేవలం 55 బంతుల్లోనే సెంచరీ చేసిన సూర్యవంశీ.. అతితక్కువ బంతుల్లో సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా రికార్డ్ సాధించాడు.అండర్ 19 వరల్డ్ కప్ లో సెంచరీ చేసిన మూడో ఇండియన్ ప్లేయర్ గా నిలిచాడు సూర్యవంశీ. గతంలో మంజోత్ కాల్రా, ఉన్ముక్త్ చంద్ ఈ ఘనత సాధించగా.. వారికంటే తక్కువ బంతుల్లో సెంచరీ సాధించిన ప్లేయర్ గా రికార్డ్ సాధించాడు సూర్యవంశీ.

**సూర్యవంశీ బద్దలుకొట్టిన రికార్డులు ఇవే:**

అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్స్ లో అత్యధిక స్కోర్ ( 175 )
అండర్ 19 వన్డే చరిత్రలో 100 సిక్సర్లు పూర్తి చేసిన ఫస్ట్ ప్లేయర్
అత్యంత చిన్న వయసులో అండర్ 19 వరల్డ్ కప్ లో సెంచరీ
అండర్ 19 వరల్డ్ కప్ లో అత్యంత వేగవంతమైన సెంచరీ
ఫైనల్ మ్యాచ్ లో అత్యధిక సిక్సులు
అండర్ 19 వరల్డ్ కప్ ఒకే సీజన్లో అత్యధిక సిక్సర్లు.

# అనుకున్నదే జరిగింది.. ఇంగ్లండ్ ఓపెనర్ మళ్లీ ఫెయిల్.. అంబ్రీష్ బౌలింగ్‌శ్రీలో బౌల్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** అనుకున్నదే జరిగింది. 412 పరుగుల భారీ టార్గెట్ ఛేజింగ్‌శ్రీలో ఇంగ్లండ్ ఆదిలోనే తడబడింది. తొలి రెండు ఓవర్లు టీమిండియా బౌలర్లు ఒక్క పరుగు రానివ్వకుండా కట్టడి చేశారు. ఆ తర్వాత.. ఇంగ్లండ్ ఓపెనర్ జోసెఫ్ మూర్స్ నాలుగు ఫోర్లతో చెలరేగి స్పీడ్ పెంచినప్పటికీ ఆ జోరు కాసేపటికే ఆవిరైపోయింది.టీమిండియా బౌలర్ ఆర్ఎస్ అంబ్రీష్ బౌలింగ్ఎలో క్లీన్ బౌల్డ్ కావడంతో ఇంగ్లండ్ ఓపెనర్ మూర్స్ 16 బంతుల్లో 17 పరుగులు చేసి నిరాశగా వెనుదిరిగాడు. బంగ్లాదేశ్ఎతో మ్యాచ్ దగ్గర నుంచి మూర్స్ ఫామ్ కోల్పోయాడు. బంగ్లాతో ఈ మ్యాచ్ఎలో ఇంగ్లండ్ గెలిచినప్పటికీ మూర్స్ ఆరు బంతుల్లో ఒక్క పరుగు చేసి పెవిలియన్ బాట పట్టాడు.ఆ తర్వాత న్యూజిలాండ్ మ్యాచ్ఎలో 40 బంతుల్లో 20 పరుగులు, ఆస్ట్రేలియా మ్యాచ్‌శ్రీలో 33 బంతుల్లో 25 పరుగులు, కీలకమైన ఫైనల్ మ్యాచ్ఎలో 16 బంతుల్లో 17 పరుగులు. ఇలా ఈ ఇంగ్లండ్ ఓపెనర్ ఫామ్ కోల్పోవడం.. టీమిండియా 412 పరుగుల టార్గెట్ పెట్టడంతో ఇంగ్లండ్ బ్యాటర్లపై తీవ్రంగా ఒత్తిడి ఉంది.

ఇక.. మరో ఓపెనర్ బెన్ డాకిన్స్ కూడా చేతులెత్తేస్తే ఇంగ్లండ్ ఈ మ్యాచ్ఎలో గెలవడం దాదాపు కష్టమే. ఎనిమిది ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ జట్టు ఒక వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది. బెన్ డాకిన్స్ 21 బంతుల్లో 25 పరుగులు, బెన్ మేయెస్ ఏడు బంతుల్లో రెండు పరుగులు చేసి క్రీజులో ఉన్నారు.

# యష్ 'టాక్సిక్'.. తెలుగు టార్గెట్ రీచ్ అవుతుందా?



దివి రెడ్ చీరలో అందరి దృష్టిని ఆకర్షించింది





సిమ్రాన్ చౌదరి నేచురల్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది

స్టార్ హీరో యష్.. ఇప్పుడు టాక్సిక్ మూవీతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్ ట్యాగ్ లైన్ తో రూపొందుతున్న ఆ చిత్రానికి గీతూ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. సమ్మర్ కానుకగా మార్చి 19వ తేదీన సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుండగా.. ఇప్పటికే ఆ ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు మేకర్స్. వరుస ప్రమోషనల్ కంటెంట్ ను రిలీజ్ చేసేందుకు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా.. వాటిని మరింత పెంచేలా ప్లాన్ చేసుకుంటున్నారు.అయితే పాన్ ఇండియా వైడ్ గా సినిమా రిలీజ్ కానుండగా.. తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్ కోసం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన థియేట్రికల్ హక్కులను పీవీఆర్- ఐనాక్స్ సొంతం చేసుకుంది. ఇప్పటికే ఆ విషయాన్ని అనౌన్స్ చేసింది. అయితే సుమారు రూ.40 కోట్ల అడ్వాన్స్ కు తెలుగు స్టేట్స్ రైట్స్ ను పీవీఆర్- ఐనాక్స్ దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.దీంతో యష్ కెరీర్ లోనే కాకుండా తెలుగులో కన్నడ హీరోలకు సంబంధించిన సినిమాల్లో టాక్సిక్ టాప్ డీల్ అని తెలుస్తోంది. కేజీఎఫ్ సిరీస్ చిత్రాల విజయాల తర్వాత యష్ మార్కెట్ రేంజ్ పెరిగిన విషయం తెలిసిందే.

ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కేజీఎఫ్ 2 బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టి నిర్మాతలకు లాభాల వర్షం కురిపించింది. రూ.79 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలో దిగిన ఆ మూవీ.. కంప్లీట్ రన్ లో రూ.140 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది.ఇప్పుడు అదే నమ్మకంతోనే టాక్సిక్ పై పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టినట్లు అర్థమవుతుంది. అయితే దానికి తగ్గట్లే సినిమా వసూళ్లు సాధించాలి. టాక్సిక్ బ్రేక్ ఈవెన్ కావాలంటే కనీసం కేజీఎఫ్ ఛాప్టర్ 2 ఫైనల్ కలెక్షన్లలో సగం వసూలు చేయాల్సి ఉంటుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేసినట్లు తెలుస్తోంది. అంటే రూ.70 కోట్లకుపైగా వసూలు చేయాలన్నమాట. అదే జరగాలి అంటే.. సినిమాకు మంచి పాజిటివ్ టాక్ రావాలి.. కంటెంట్ అదిరిపోయేలా ఉండాలి. అప్పుడు ఆ నెంబర్ ను సొంతం చేసుకునే ఛాన్స్ ఉంటుంది.అదే సమయంలో బడా సినిమాల థియేట్రికల్ హక్కులను కార్పొరేట్ సంస్థలు సొంతం చేసుకోవడం ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో ఒక ట్రెండ్ గా మారింది. అలా టాక్సిక్ మూవీని పీవీఆర్- ఐనాక్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం వల్ల రిలీజ్ మరింత గ్రాండ్ గా ఉండేలా కనిపిస్తుంది. స్క్రీన్ కౌంట్ కూడా భారీగా పెరిగే ఛాన్స్ ఉంది. దీంతో ఇప్పుడు టాక్సిక్ మూవీ.. తెలుగులో ఎలాంటి హిట్ అవుతుందో.. ఎంతటి వసూళ్లు సాధిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

ఇక సినిమా విషయానికొస్తే.. భారీ బడ్జెట్ తో స్టైలిష్ యాక్షన్ డ్రామాగా కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకట్ కె నారాయణ, యష్ సంయుక్తంగా గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మూవీలో యష్‌తో పాటు అందాల భామలు కియారా అద్వానీ, హుమా ఖురేషీ, నయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్ నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965